

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి గురువారం 8-10-2026 సంపుటి: 02 సంచిక : 158 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ల హిమ పావని

Ranga Reddy Thursday 8-10-2026 Volume :02 Issue: 158 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani



Contact Number
9059328777

# సర్ గో బ్యాక్..
# జీకే గో బ్యాక్

**ఎస్ఐఆర్ ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు**



- ప్రధాని ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపణ
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- రాహుల్, ప్రియాంకల నిర్బంధంపై సీఎం ఆగ్రహం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామన్న రేవంత్
- కాంగ్రెస్ మాత్రమే కాదు.. ప్రజల ఉద్యమమని వ్యాఖ్య
- 'సైమన్ గో బ్యాక్' తరహాలో 'జీకే గో బ్యాక్' నినాదం
- ఢిల్లీలో రాహుల్‌కు సంఘీభావం తెలిపిన సీఎం

న్యూఢిల్లీ,
దేశ ప్రజల ఓటు హక్కును హరించే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఆయన ఢిల్లీలో పర్యటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో సమావేశమై పరిస్థితులపై చర్చించారు. అనంతరం రాహుల్‌గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్న బారాఖంబా రోడ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని,

-మిగతా 2 లో



02

## జ్ఞానేశ్ రాజీనామాతోనే
# ఆగబోం

- ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళన వరకు పోరాటం కొనసాగిస్తామన్న సీజేపీ
- సుదీర్ఘ ఉద్యమానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు
- అక్టోబర్ 10న ఢిల్లీకి రావాలని పౌరులకు విజ్ఞప్తి
- జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనకు ఏర్పాట్లు
- ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏపీ సంఘాల మద్దతు
- ఇండియా కూటమి ఎంపీల నిరసనకు విద్యార్థి సంఘాల సంఘీభావం
- ప్రజాస్వామ్య పరిరక్షణ శక్తులదే తమ పోరాటమన్న సౌరవ్ దాస్
- విపక్షాలు, కార్మికులు, విద్యార్థులు ఐక్యంగా పోరాడతారన్న నేహా బోరా



# ఉద్యోగులకు దసరా కానుక..

- రెండు డీఏలు విడుదల
- ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరువు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం

-మిగతా 2 లో

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి
# భారత్ 'శాంతి సూత్రం'!

- కాల్పుల విరమణకు మూడు అంశాల ప్రతిపాదన
- కీలక మౌలిక సదుపాయాలపై దాడులు ఆపాలి
- ఇంధన కేంద్రాలకు రక్షణ కల్పించాలన్న భారత్
- నిత్యావసర వస్తువుల సరఫరా కొనసాగించాలి
- నల్ల సముద్రం ద్వారా ధాన్యం, ఇంధన రవాణా
- వాణిజ్య నౌకల రాకపోకలకు భద్రత కల్పించాలి
- నౌకలపై దాడులకు ముగింపు పలకాలని సూచన
- తక్షణ ముప్పులను తగ్గించడమే ప్రధాన లక్ష్యం



02

# భారత్‌లో స్టార్‌లింక్ రెడీ!

- భారతీయ భద్రతా నిబంధనలకు అనుగుణంగా స్టార్‌లింక్ డిజైన్
- కేంద్ర ప్రభుత్వ తుది అనుమతుల కోసం ఎదురుచూపు
- గ్రామీణ, సుదూర ప్రాంతాలకు శాటిలైట్ ఇంటర్నెట్
- ఇన్-స్పేస్, శాటిలైట్ లైసెన్సుల నుంచి ప్రాథమిక అనుమతులు
- ఎఫ్‌డీఐ భద్రతా క్లియరెన్స్ కోసం దరఖాస్తు
- వినియోగదారుల డేటాను దేశంలోనే భద్రపరిచేలా ఏర్పాట్లు
- ఇప్పటికే 20కి పైగా గేట్‌వే సైట్ల నిర్మాణం
- దేశవ్యాప్తంగా డిజిటల్ కనెక్టివిటీకి మద్దతుగా స్టార్‌లింక్




02



# యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

- రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!
- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ట డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ. 40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ట డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం

-మిగతా 2 లో

# ఢిల్లీ ఉద్రిక్తం

**విపక్ష ఎంపీల ఆందోళనతో అట్టుడికిన దేశ రాజధాని**

- సర్ రద్దు, సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఎంపీలను అడ్డుకున్న పోలీసులు
- 'నేను కదలను'.. రోడ్డుపై బైఠాయించిన ప్రియాంక గాంధీ
- పోలీసుల అదుపులో రాహుల్ సహా పలువురు ఎంపీలు
- ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదు' : ఖర్గే
- ప్రతి ఎఫ్ఐఆర్ నాకు ఒక మెడల్.. నా టార్గెట్ 100: రాహుల్ గాంధీ
- జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదు: సీపీఎం

**ఢిల్లీలో విపక్ష ఎంపీల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఎంపీలు జంతర్ మంతర్ వైపు వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపైనే బైఠాయించిన ప్రియాంక గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోగా.. రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను కూడా అరెస్టు చేశారు. ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే స్పష్టం చేయగా.. తనపై నమోదైన ప్రతి ఎఫ్ఐఆర్‌ను మెడల్‌గా భావిస్తున్నానని, వంద ఎఫ్ఐఆర్‌లు సాధించడమే తన లక్ష్యమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఇదే అంశంపై సీపీఎం సైతం అక్టోబర్ 10న ఢిల్లీలో భారీ నిరసనకు పిలుపునిచ్చింది.**

న్యూఢిల్లీ,
ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సహా ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన ఆందోళనతో ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జంతర్ మంతర్ వద్ద నిరసనకు వెళ్లేందుకు మూడు బస్సుల్లో బయలుదేరిన ఎంపీలను పోలీసులు అడ్డుకోవడంతో వారు అక్కడే ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో కేంద్ర ఢిల్లీలో ఉద్రిక్తత పెరిగింది. పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ ఎంపీ

-మిగతా 2 లో





02

## పశ్చిమ బెంగాల్ పేరు 'పశ్చిమ బంగా'గా మార్పు?



02

## ఫ్రాన్స్‌ను వణికిస్తున్న
# బడిపిల్లలు

- పాఠశాలల్లో సౌకర్యాలు, టీచర్ల కొరతపై మహోద్యమం..
- ఒక్క పాఠశాలలో మొదలై దేశవ్యాప్తంగా విస్తరణ
- రోడ్లపైకి 4.5 లక్షల మంది విద్యార్థులు
- అణచివేతతో నిరసనలు హింసాత్మకం



02

## విద్యార్థులేమీ సంఘ
# విద్రోహ శక్తులు కాదు

- నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందన్న బాంబే హైకోర్టు
- ఎంఫీఎస్సీ పరీక్షల్లో లోపాలు, అక్రమాలపై ఆందోళనలు
- విద్యార్థులను సంఘ విద్రోహ శక్తులుగా చూడొద్దని వ్యాఖ్య
- పరీక్షల నిర్వహణలో పారదర్శకత అవసరమని స్పష్టీకరణ
- అక్రమాలకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

## ఫ్రాన్స్ స్వాధీనానికి
# ప్రయత్నిస్తున్న ఇస్లాం

- అక్కడి విద్యార్థుల ఆందోళనలపై ట్రంప్ వ్యాఖ్య





02

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ 'శాంతి సూత్రం'!



న్యూఢిల్లీ:
రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల తలెత్తే తక్షణ ముప్పులను తగ్గించే లక్ష్యంతో భారత్ మూడు అంశాలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ప్రతిపాదించింది. కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడులను నిలిపివేయడం, నిత్యావసర వస్తువుల సరఫరాను కొనసాగించడం, నల్ల సముద్రంలో వాణిజ్య నౌకల రాకపోకలకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై ఈ ప్రతిపాదన దృష్టి సారిస్తుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇంధన సదుపాయాలు, ఇతర మౌలిక సౌకర్యాల కేంద్రాలపై దాడులను నిలిపివేయడం, నల్ల సముద్రం(బ్లాక్ సీ) ద్వారా ధాన్యం, ఇంధన రవాణా నిరంతరాయంగా సాగేలా చూడటం, అలాగే ఆ సముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడులకు ముగింపు పలకడం వంటి అంశాలను ఈ ప్రతిపాదన లక్ష్యంగా పెట్టుకుంది.

# భారత్‌లో స్టార్‌లింక్ రెడీ!

న్యూఢిల్లీ:
ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' భారత్‌లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంది. దేశవ్యాప్తంగా 100 శాతం డిజిటల్ కనెక్టివిటీ సాధించాలనే ప్రధాని మోడీ ఆశయానికి మద్దతుగా నిలిచేందుకు భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లారెన్ డ్రేయర్ వెల్లడించారు.




ఇప్పటికే ఇన్-స్పేస్, శాటిలైట్ లైసెన్సుల నుంచి ప్రాథమిక అనుమతులు పొందిన స్టార్‌లింక్, ప్రస్తుతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) భద్రతా క్లియరెన్స్, కేంద్ర ప్రభుత్వ తుది ఆమోదం కోసం వేచి చూస్తోంది. సుదూర, గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంలో స్టార్‌లింక్ శాటిలైట్ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదని కంపెనీ అభిప్రాయపడింది. భారతీయ భద్రతా అవసరాలు, నిబంధనలకు అనుగుణంగానే తమ కార్యకలాపాలను ప్రత్యేకంగా రూపొందించినట్లు స్టార్‌లింక్ స్పష్టం చేసింది. ముఖ్యంగా భారత వినియోగదారుల డేటాను దేశీయంగానే భద్రపరిచేలా ప్రతి దశలోనూ నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా వందలాది యాంటెన్నాలతో కూడిన 20కి పైగా గేట్‌వే సైట్లను ఇప్పటికే నిర్మించామని పేర్కొంది.

# యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

(మొదటి తరువాయి)

ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

# పశ్చిమ బెంగాల్ పేరు 'పశ్చిమ బంగా'గా మార్పు?



కోల్‌కతా
పశ్చిమ బెంగాల్ పేరును మారుస్తామని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య తెలిపారు. పశ్చిమ బెంగాల్‌ను 'పశ్చిమ బంగా'గా మార్చేందుకు త్వరలోనే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతామన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన భట్టాచార్యను కొందరు జర్నలిస్టులు పేరు మార్పుపై ప్రశ్నించారు.ఆయన స్పందిస్తూ.. 'ఎన్నిసార్లు చెప్పాలి. మేం కచ్చితంగా పేరు మార్చబోతున్నాం. మా ప్రభుత్వం తొలి అసెంబ్లీ సమావేశాల్లో ఇదే బిల్లు ఉంటుంది. ఈ రాష్ట్ర చరిత్రతో అనుబంధం ఉన్న పేరునే రాష్ట్రానికి పెట్టబోతున్నాం. ఇక నుంచి పశ్చిమ బంగ్లా, బంగ్లా అనే పేర్లు ఉండవు. కేవలం పశ్చిమ బంగా మాత్రమే ఉంటుంది. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఈ పేరును పెట్టాలని నిర్ణయించాం' అని సమిక్ భట్టాచార్య వెల్లడించారు. గత సోమవారం కూడా ఆయన ఇదే తరహా ప్రకటన చేశారు.

# ఉద్యోగులకు దసరా కానుక..

(మొదటి తరువాయి)

నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది. 2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

# ఢిల్లీ ఉద్రిక్తం

(మొదటి తరువాయి)

ప్రియాంక గాంధీ వాద్రా రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. తనను బలవంతంగా తరలించే ప్రయత్నం చేయడంపై ఆమె పోలీసుల తీరును ప్రశ్నించారు. ఎంపీలు ఎన్నికల కమిషనర్‌ను కలవాలనుకుంటే ఇలా అడ్డుకోవడం ఏమిటని నిలదీశారు. పోలీసులు తనను నేలపైకి తోసేశారని, మహిళా సిబ్బంది తనను గీరారని ఆమె ఆరోపించారు. కొద్దిసేపటి తర్వాత పోలీసులు ప్రియాంకను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ప్రియాంకను పోలీసులు తరలించే సమయంలో రాహుల్ గాంధీ సహా పలువురు నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు రాహుల్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. తనను తరలిస్తున్న పోలీసులకు రాహుల్ నీళ్ల బాటిళ్లు అందించడం కూడా కనిపించింది. 'మీరు మీ పని చేస్తున్నారు' అంటూ పోలీసులతో ఆయన మాట్లాడారు. అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు సమావేశమయ్యారు. అనంతరం జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించారు. ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను జన్‌పథ్, అశోకా రోడ్ ప్రాంతంలో పోలీసులు నిలిపివేశారు. జంతర్ మంతర్ వద్ద ముందస్తు అనుమతి లేకుండా నిరసనకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. నిరసనకు కనీసం పది రోజుల ముందే సంబంధిత అధికారులకు దరఖాస్తు



చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తనపై నమోదైన కేసులపై స్పందించారు. తనపై ఇప్పటివరకు 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని, అవి తనకు పతకాల వంటివని వ్యాఖ్యానించారు. తనపై 100 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యే వరకు వెళ్లాలన్నది తన లక్ష్యమని అన్నారు. ఓటర్ల జాబితాల సవరణపై విపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఇవి రాహుల్ గాంధీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు, డిమాండ్లుగా చూడాలి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వెనక్కి తగ్గబోమని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, చరణ్‌జీత్ సింగ్ చన్నీ, రేవంత్ చౌదరి తదితరులు కూడా పోలీసుల చర్యలను ప్రశ్నించారు. నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని పవన్ ఖేరా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, జంతర్ మంతర్ వద్ద నిరసనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని ఢిల్లీ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. 2022లో జారీ చేసిన పోలీస్ స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం నిరసనలకు వేర్వేరు ప్రదేశాలు, పరిమితులు ఉన్నాయని తెలిపారు. జంతర్ మంతర్ పరిసరాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉందని వెల్లడించారు. ఎంపీలతో వ్యవహరించే సమయంలో ప్రోటోకాల్ పాటిస్తూ గౌరవప్రదంగా వ్యవహరించాలని భద్రతా సిబ్బందికి సూచించినట్లు చెప్పారు. మరోవైపు అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద సీపీఎం, విద్యార్థి సంఘాలు కలిసి నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించాయి. ఈ మేరకు ఢిల్లీ పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం ప్రతినిధులు ప్రకటించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎఐఎస్ఏ జాతీయ అధ్యక్షురాలు నేహా వోరా పిలుపునిచ్చారు.

## విద్యార్థులేమీ సంఘ విద్రోహ శక్తులు కాదు

**నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందన్న బాంబే హైకోర్టు**
**ఎంపీఎస్సీ పరీక్షల్లో లోపాలు, అక్రమాలపై ఆందోళనలు**
**విద్యార్థులను సంఘ విద్రోహ శక్తులుగా చూడొద్దని వ్యాఖ్య**
**పరీక్షల నిర్వహణలో పారదర్శకత అవసరమని స్పష్టీకరణ**
**అక్రమాలకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**



ముంబై, అక్టోబరు 7
మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంఎస్సీఎస్సీ) నిర్వహించిన పరీక్షల్లో లోపాలు, అక్రమాలను ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. విద్యార్థులు సంఘ విద్రోహ శక్తులు కాదని, తమ సమస్యలపై నిరసన తెలిపే హక్కు వారికి ఉందని స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కోర్టు పేర్కొంది. విద్యార్థుల ఆందోళనలకు వ్యతిరేకంగా పుణెకు చెందిన కొంతమంది స్థానికులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పరీక్షల్లో తలెత్తిన సమస్యలను ప్రశ్నిస్తూ విద్యార్థులు చేపడుతున్న నిరసనలను చట్టబద్ధమైన హక్కుల పరిధిలో చూడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ యంత్రాంగం పరీక్షల నిర్వహణలో లోపాలకు తావులేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

## సర్ గో బ్యాక్.. జీకే గో బ్యాక్

(మొదటి తరువాయి)

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా కాంగ్రెస్ అభివర్ణిస్తోందని పేర్కొన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటం అరెస్టులు, కేసులతో ఆగదని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్, జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా అంశాలపై ప్రతిపక్షాల ఆందోళనలు ఢిల్లీలో కొనసాగుతున్నాయి. ప్రజల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సంబంధించిన ఉద్యమం కాదని, ఇండియా కూటమి, ప్రజల భాగస్వామ్యంతో సాగుతున్న పోరాటమని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడేందుకు వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. గతంలో స్వాతంత్ర్యోద్యమంలో వినిపించిన 'సైమన్ గో బ్యాక్' నినాదాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ప్రస్తుతం 'సర్ గో బ్యాక్', 'జీకే గో బ్యాక్' నినాదాలు వినిపిస్తున్నాయని అన్నారు. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం, కేంద్రంలోని అధికార పక్షం ఖండిస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై రాజకీయ వివాదం మరింత తీవ్రతరమైంది.

## జ్ఞానేశ్ రాజీనామాతోనే ఆగబోం



న్యూఢిల్లీ,
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో చేపట్టిన ఉద్యమాన్ని కొనసాగిస్తామని సీజేపీ, పలు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. కేవలం సీఈసీ రాజీనామాతో ఉద్యమం ఆగదని, ఎన్నికల వ్యవస్థలో ప్రక్షాళన జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపాయి. సుదీర్ఘ ఉద్యమానికి సిద్ధం కావాలని కార్యకర్తలు, విద్యార్థులకు పిలుపునిచ్చాయి. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సీజేపీ ఈ నెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టనుంది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏపీ తదితర విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయి. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఇండియా కూటమి ఎంపీలు మంగళవారం నిర్వహించిన నిరసనకు సంఘాలు మద్దతు తెలిపాయి. సీజేపీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. ఈ నెల 10న దేశ పౌరులు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం త్వరగా ముగిసేది కాదని, లక్ష్య సాధనకు సుదీర్ఘ సమయం పట్టవచ్చని అన్నారు. ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరా మాట్లాడుతూ.. విపక్షాలు, విద్యార్థుల ఆందోళనలను వేర్వేరుగా చూడొద్దని కోరారు. దేశ ప్రజలు, విపక్షాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి ఎన్నికల వ్యవస్థపై పోరాటం కొనసాగిస్తాయని తెలిపారు.ం

## ఫ్రాన్స్‌ను వణికిస్తున్న బడిపిల్లలు

**-పాఠశాలల్లో సౌకర్యాలు, టీచర్ల కొరతపై మహోద్యమం..**
**- ఒక్క పాఠశాలలో మొదలై దేశవ్యాప్తంగా విస్తరణ**
**-రోడ్లపైకి 4.5 లక్షల మంది విద్యార్థులు**
**-అణచివేతతో నిరసనలు హింసాత్మకం**



ప్యారిస్,
ఫ్రాన్స్‌ను పాఠశాల విద్యార్థులు వణికిస్తున్నారు. జెన్ ఆల్ఫా దెబ్బకు అక్కడి ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఒక్క పాఠశాలలో ప్రారంభమైన నిరసన.. దావానలంలా దేశం మొత్తాన్ని చుట్టుముట్టింది. ప్రభుత్వాన్నే కదిలిస్తున్న ఈ ఉద్యమకారులంతా 15-18 ఏళ్లలోపు వారే. టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ సోషల్‌మీడియా వేదికలనే ప్రధాన ప్రచార మాధ్యమాలుగా చేసుకొని దేశం నలుమూలలా వీధులను ముంచెత్తుతున్నారు. ఉద్యమంపై ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రభుత్వం కఠిన అణచివేతకు దిగింది. ఇప్పటివరకు దాదాపు 6వేల మందిని అరెస్టు చేసింది. దీంతో ఉద్యమం తీవ్రంగా, హింసాత్మకంగా మారింది.

ఇలా మొదలైంది..
ఫ్రాన్స్‌లో పాఠశాల విద్యలో వివిధ స్థాయిలు ఉంటాయి. 3-6 ఏళ్ల పిల్లలు చదివే పాఠశాలను ఎకోల్ మాటెర్నెల్ (కిండర్‌గార్డెన్) అంటారు. 1నుంచి 5వ తరగతి వరకు ఉండే పాఠశాలను ఎకోల్ ఎలిమెంటైర్ అంటారు. 6 నుంచి 9 తరగతుల పాఠశాలను కాలేజ్ అంటారు. 10 నుంచి 12వ తరగతి వరకు ఉన్న పాఠశాలను లీసే అంటారు. ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్న ఉద్యమం చేస్తున్న విద్యార్థులంతా ఈ లీసే స్థాయివారే. ఫ్రాన్స్‌లో 3,700 లీసే పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఎక్కువశాతం పాత భవనాల్లో అంతంత మాత్రం సౌకర్యాలతోనే నడుస్తున్నాయి. ప్రధాన నగరాల్లో ధనికుల పిల్లలు చదివే పాఠశాలల్లో మాత్రమే మంచి సౌకర్యాలు ఉన్నాయి. ఒక్కో క్లాసులో 32 నుంచి 35 మంది విద్యార్థులు ఉంటారు. ఈ స్కూళ్లలో టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. ఈ సమయంలోనే ఫ్రాన్స్ ప్రభుత్వం ఆర్థిక పొదుపు చర్యల్లో భాగంగా టీచర్ల మూలవేతనాల్లో కోత విధించాలని నిర్ణయించింది.

## ఫ్రాన్స్ స్వాధీనానికి ప్రయత్నిస్తున్న ఇస్లాం



వాషింగ్టన్,
: పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు డిమాండ్ చేస్తూ ఫ్రాన్స్‌లో విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఫ్రాన్స్‌లోని విద్యార్థుల నిరసనలు ఆ దేశ సామూహిక వలసలు, దేశాన్ని ఇస్లాం తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోరుకుంటున్న ప్రగాఢ కాంక్షను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. 'ఫ్రాన్స్‌లో జరుగుతున్నది అదుపుతప్పిన వలసలు తప్ప మరేమీ కాదు. ఇది పాఠశాలలకు సంబంధించిన సమస్య కాదు. ఒక గొప్పదేశాన్ని ఇస్లాం ఆధీనంలోకి తీసుకోవాలన్న కాంక్షకు సంబంధించిన విషయం' అని ఆయన ట్రూత్ సోషల్‌లో తెలిపారు. సౌకర్యాల లేమి, టీచర్ల కొరతను నిరసిస్తూ ఫ్రాన్స్‌లోని 15-17 ఏండ్ల విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే.

లాస్ ఏంజెలెస్, శాన్ డియాగోను ఇరాన్ నాశనం చేయనివ్వండి!కాలిఫోర్నియా నగరాలైన లాస్ ఏంజెలెస్, శాన్ డియాగో గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే విమర్శలకు దారితీశాయి. ఇరాన్‌కు అణ్వాయుధాన్ని దక్కకుండా చేయడానికి అమెరికన్లు త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని నెబ్రాస్కాలో జరిగిన మధ్యంతర ఎన్నికల ర్యాలీలో ట్రంప్ చెప్పిన ఒక రోజు తర్వాత మంగళవారం ఆయన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తింది. ప్రపంచాన్ని, మన దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి ఇది చాలా చిన్న మూల్యం అని ట్రంప్ అన్నారు. ఇంధన, ఎరువుల ధరల పెరుగుదల సహా యుద్ధం వల్ల కలిగే పర్యవసానాలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్య చేసినట్టు కనిపిస్తున్నది.ట్రంప్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వారు(ఇరాన్) ఒక నగరాన్ని నాశనం చేయగలరు. లాస్ ఏంజెలెస్‌ను నాశనం చేయనివ్వండి. శాన్ డియాగోను నాశనం చేయనివ్వండి. ఇది చెల్లించాల్సిన చాలా చిన్న మూల్యం. పైగా ఇది చాలా త్వరగా ముగిసిపోతుంది అని పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సమకూర్చుకునేందుకు అనుమతిస్తే అది అమెరికా నగరాలపై దాడి చేయగలదని ట్రంప్ వ్యాఖ్యల్లోని అర్థమని వైట్‌హౌస్ తెలిపింది. అయితే దేశంలోని కొన్ని నగరాలను వదిలేయవచ్చని లేదా వాటిని త్యాగం చేయవచ్చని అధ్యక్షుడు సూచించారని కొందరు డెమోక్రాట్లు సహా రిపబ్లికన్లు ఆరోపించారు.

# ఆర్టీసీ కార్మికుల పోరాటం మరువలేనిది

- తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే బాలు నాయక్
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యూనియన్లకు మళ్లీ ప్రాధాన్యం
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చాం
- టి.డబ్ల్యూ.యు బాణం, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ నక్షత్రం గుర్తులపై ఓటు వేసి గెలిపించాలి: ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, అక్టోబరు07 (నేటి దర్శని):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటం మరువలేనిదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ల ఎన్నికలు ఈ నెల 9వ తేదీన జరగనున్న నేపథ్యంలో బుధవారం దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి బుధవారంతో గడువు ముగియనున్న నేపథ్యంలో డిపో పరిధిలో కార్మికులను కలిసి యూనియన్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు నిర్వహించిన ఉద్యమాల్లో ఆర్టీసీ కార్మికుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో యూనియన్లకు మళ్లీ ప్రాధాన్యత గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికుల యూనియన్లకు తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు, వారి హక్కులపై చర్చించేందుకు యూనియన్లకు మళ్లీ ప్రాధాన్యత లభించిందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు యూనియన్లు ఒక వేదికగా పనిచేయాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తాం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. దేవరకొండ డిపో పరిధిలో మొత్తం 365 ఓట్లు ఉన్నాయని, ప్రతి ఉద్యోగి తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్మికుల భవిష్యత్తు, వారి హక్కులు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.

**టి.డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కూటమికి మద్దతు ఇవ్వాలి**

కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలోని తెలంగాణ వర్కర్స్ యూనియన్ టి.డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కార్మికులను కోరారు. టి.డబ్ల్యూ.యుకు బాణం గుర్తు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సమక్షంలో వివిధ సంఘాలకు చెందిన పలువురు ఆర్టీసీ ఉద్యోగులు టి.డబ్ల్యూ.యు ఎస్.డబ్ల్యూ.ఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆర్టీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటుంది. ఉద్యోగులు అధిక సంఖ్యలో ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో పున్న వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, మహ్మద్ రయీస్, దూదిపాల వేణుధర్ రెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, హనుమంతు సాయిచంద్ర, మహమ్మద్ ఇలియాస్, మాజీ ప్రజాప్రతినిధులు, టి.డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కూటమి నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించాలి: అంగన్వాడి సూపర్వైజర్ రమణ





**దేవరకొండ,అక్టోబర్07 (నేటి దర్శని):** దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామం పరిధిలో గర్భిణీలకు, తల్లులకు, పసిపిల్లలకు కుటుంబ పెద్దలకు పోషకాల గురించి అంగన్వాడీ సూపర్వైజర్ రమణ. మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారాలు అందించే విషయంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అధికారుల సమన్వయంగా పని చేస్తున్నాయని, అంగన్వాడి ద్వారా అందించే పోషకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,గర్భిణులకు బాలింతల చిన్నారులకు పోషక ఆహారం అందిదంచడంలో ఆ ఇంటి కుటుంబ పెద్దలు బాధ్యతతో వ్యవహరించాలని, పోషకాహార సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు దృఢంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, ఆహారం తీసుకోవడం చురుకుతనంతో ఎదగడంలో ఎంతో సహకారం అందిస్తాయని సూపర్వైజర్ రమణ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగ, ఆయా, గర్భిణీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 35 కిలోల గంజాయి పట్టివేత...

- ఇద్దరు నిందితుల అరెస్ట్..
- రూ.17.60 లక్షల విలువైన గంజాయి స్వాధీనం
- అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి...
- మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి



**ఆమనగల్లు , అక్టోబర్ 07 (నేటి దర్శిని):** గంజాయి మత్తు పదార్థాల కదలికలపై అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మహేశ్వరం డీసీపీ కె. నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని బుధవారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో 35 కిలోల గంజాయి పట్టుబడింది. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రంపచోడవరం ప్రాంతానికి చెందిన అభి అనే వ్యక్తి ఆమనగల్లులో గంజాయిని డెలివరీ చేసేందుకు నిందితులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెల్లిస్తానని ఆఫర్ చేసినట్లు తెలిపారు. దీంతో ఈ ఒప్పందానికి అంగీకరించిన కుంజం చందు బాబు దొర (26), కోసు వెంకట సాయి బాబు దొర (23) గంజాయి ప్యాకెట్లతో ఆమనగల్లుకు బయలుదేరారు. రాజమండ్రి మీదుగా హైదరాబాద్ వైపు ప్రయాణించిన నిందితులు అక్టోబర్ 6న మధ్యాహ్నం 12.30 గంటలకు ఆమనగల్లు మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. గంజాయిని తీసుకునేందుకు రావాల్సిన వ్యక్తి కోసం అక్కడ వేచి ఉండగా.. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద తనిఖీలు నిర్వహించగా 17 ప్యాకెట్లలో 35 కిలోల గంజాయి బయటపడింది. దీంతో గంజాయితో పాటు ఒక మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.17.60 లక్షలు ఉంటుందని గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు,ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఎస్ఓటీ అదనపు డీసీపీ సైక్ జహంగీర్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆమనగల్లు సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఓటీ ఎస్ఐ సురేష్, పోలీస్‌స్టేషన్ సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## ట్రస్మా ఆమనగల్లు డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అవ్వారి శివలింగం



చెన్నయ్య ప్రధాన కార్యదర్శి



అవ్వారి శివలింగం అధ్యక్షులు

**ఆమనగల్లు,అక్టోబర్ 07(నేటి దర్శిని):** ఆమనగల్ ,తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్,వెల్దండ మండలాలతో కూడిన ట్రస్మా ఆమనగల్ డివిజన్ నూతన అధ్యక్షులుగా అవ్వారి శివలింగం ను ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా శ్రీశైలం ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా జంగయ్య, ను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం,ఉపాధ్యాయుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై మరియు విద్యార్థుల యొక్క అభివృద్ధికి వారి యొక్క అభ్యున్నతికి పాటుపడతానని, నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు, నాకు కల్పించినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అవ్వారి శివలింగం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ చుక్క అల్లాజిగౌడ్, అవ్వారి నిరంజన్, గోలి శ్రీనివాస్, మహమూద్, శ్రీరామ్,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లుకు ఏసీపీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు

- హర్షం వ్యక్తం చేస్తూ సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ఆమనగల్లు, అక్టోబర్ 07 (నేటి దర్శిని):** ఆమనగల్లు మండల కేంద్రానికి ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆమనగల్లు పట్టణ కేంద్రం లో హైదరాబాద్.. శ్రీశైలం ప్రధాన రహదారి పై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడం సంతోషకరమన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,ఎంపీ మల్లు రవికి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆమనగల్లు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, పరిపాలనా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రావడంతో ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం,10 వ వార్డ్ కౌన్సిలర్ కొగూరి అనిత శ్రీనివాస్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కృష్ణ నాయక్, ఐఎన్ టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, వస్పుల శ్రీకాంత్,కొండల్‌రెడ్డి, వగ్గు మహేష్, మల్లేష్ నాయక్, మేడిగడ్డ ఉపసర్పంచ్ సర్పంచ్ విజయ్ రాథోడ్,అమర్‌సింగ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,బాబా, అలీం, సురేష్, నాసర్, రాఘవేందర్, రహీం, కృష్ణ యాదవ్, కండె సాయి, రాజు, దేవరశెట్టి మహేష్, కరీం, గౌస్, రఫీ, శివ, , హరిలాల్, పరమేష్, నర్సింహ, గోపాల్, మైసయ్య, అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు నవచైతన్య కాలనీ లో భారీ అగ్నిప్రమాదం




**ఆమనగల్లు,అక్టోబర్ 07(నేటి దర్శిని);** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవచైతన్య కాలనీ శివారులో బుధవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ఖాళీ స్థలంలో ఉన్న తుమ్మ చెట్ల కుప్పలకు ఒక్కసారిగా మంటలు అంటుకుని వేగంగా వ్యాపించాయి. మంటల తీవ్రతతో దట్టమైన పొగలు కమ్ముకోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు.దీంతో మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా నివారించారు.ఖాళీ స్థలంలో ఎండిన చెట్లు, చెత్తాచెదారం ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# రష్యాలో ఆయిల్ ట్యాంకర్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి..

**23 మంది ఇండియన్స్ సురక్షితం..!**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7 (నేటి దర్శిని )**
రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య దాదాపు ఐదేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉన్నది. తాజాగా నల్లసముద్రం లో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. రష్యా రిసార్ట్ నగరమైన సోచి సమీపంలో లైబీరియా జెండా తో వెళ్తున్న ఓ భారీ ఆయిల్ ట్యాంకర్‌పై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి పాల్పడింది. దాంతో ట్యాంకర్‌లో భారీగా మంటలు చెలరేగాయి. దాడి సమయంలో ట్యాంకర్‌లో ఉన్న సిబ్బంది మొత్తం భారతీయులే కావడం గమనార్హం.దాడి జరిగినప్పుడు ఆయిల్ ట్యాంకర్‌లో ఉన్న 23 మంది భారతీయ సిబ్బందిని సురక్షితంగా కాపాడినట్లు రష్యా రవాణా మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది భారత అధికారులకు కొంత ఊరట కలిగించే విషయమని తెలిపింది. 'నేవల్ డ్రోన్ల' ద్వారా ఈ దాడి జరిగిందని అధికారులు చెప్పారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది వాటిని అదుపు చేయలేకపోతున్నారని అన్నారు. ట్యాంకర్ నుంచి ముడిచమురు సముద్రంలోకి వ్యాపించి మండుతోందని, మంటలు కొంచెం తగ్గిన తర్వాత మళ్లీ ఆర్పే ప్రయత్నం చేస్తామని



తెలిపారు. ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సోచి నగరం సమీపంలో సముద్రంపై భారీగా నల్లటి పొగ, నారింజ రంగు మంటలు ఎగిసిపడుతున్నట్లు వీడియోల్లో కనిపిస్తున్నది. దాంతో సోచి నగర మేయర్ ముందుజాగ్రత్త చర్యగా తీర ప్రాంతానికి, బీచ్‌లకు ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించారు. అయితే నల్లసముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు. 2022లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరు దేశాలు వాణిజ్య నౌకలను టార్గెట్ చేస్తున్నాయి. కాగా రొమేనియా తీరంలో ఓ నౌక మునిగిపోయి ఒకరు మృతి చెందిన ఘటన జరిగిన మరుసటిరోజే ఉక్రెయిన్ ఈ డ్రోన్ దాడికి పాల్పడటం గమనార్హం. ఈ దాడి రష్యానే చేసిందని, అందులోనూ ఒక భారతీయ సిబ్బంది గాయపడ్డారని ఉక్రెయిన్ ఆరోపించింది. మరోవైపు రష్యా కూడా ఇటీవల ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తున్న నౌకలపై దాడులు చేస్తున్నది. తమ నగరాలపై రష్యా చేస్తున్న దాడులకు ప్రతీకారంగానే రష్యా చమురు మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నామని ఉక్రెయిన్ వాదిస్తున్నది. ఇటీవలి వారాల్లో దాడులను తీవ్రతరం చేస్తామని ఇరుపక్షాలు ప్రకటించాయి. గతంలో రష్యాలోని చమురు కేంద్రాలపై జరిగిన ఉక్రెయిన్ దాడులవల్ల సముద్రంలో ఆయిల్ స్లిక్‌లు ఏర్పడటం, బీచ్‌లను మూసివేయడం, ఆకాశం నుంచి విషపూరిత నల్లటి వర్షం కురవడం వంటి పర్యావరణ నష్టాలు సంభవించాయి. ఇప్పటి ఈ ఘటనతో మరోసారి అలాంటి ముప్పు పొంచి ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఢిల్లీలో కూలిన బిల్డింగ్..

**- శిథిలాల కింద ఐదుగురు..**
**-కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7 (నేటి దర్శిని )**
ఢిల్లీలో బిల్డింగ్స్ వరుసగా కూలిన ఘటనలు కలకలం రేపుతున్నాయి. తాజాగా మరో బిల్డింగ్ ఢిల్లీలో కూలిపోయింది. ఈశాన్య ఢిల్లీ, సీమాపురి ప్రాంతంలో అక్టోబర్ 7, బుధవారం మధ్యాహ్నం నాలుగంతస్తుల బిల్డింగ్‌కు సంబంధించిన ముందు భాగం కూలిపోయింది. దీంతో శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఢిల్లీలోని ఫైర్ సిబ్బంది, పోలీసులకు సమాచారం అందింది.వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. పలు ఫైర్ ఇంజిన్లు, అంబులెన్సులు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఆలోపే స్పందించిన



స్థానికులు శిథిలాల కింది నుంచి ఇద్దరు చిన్నారులను బయటకు తీశారు. శిథిలాల కింద ఇంకో ఐదుగురు చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు. 25 చదరపు గజాల స్థలంలో ఈ బిల్డింగ్ ఉందని, కింద కొన్ని షాపులు ఉన్నాయని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు.ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాలు తొలగిస్తున్నారు. వాటి కింద చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో ఢిల్లీ పోలీసులు స్థానికులకు ట్రాఫిక్ సలహా ఇచ్చారు. సీమాపురితోపాటు పరిసర గోల్ చక్కర్, డీఎల్ఎఫ్ భోపురా రోడ్లు కాకుండా కుదిరితే వేరే మార్గాల్లో వెళ్లాల్సిందిగా వాహనదారులకు సూచించారు. ఎందుకంటే ఇక్కడ సహాయక చర్యల కోసం అంబులెన్సులు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైతే బాధితుల్ని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించాల్సి ఉంటుందని, ఇందుకోసం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనదారులు వేరే మార్గాల్లో వెళ్లాలన్నారు. తప్పనిసరిగా ఈ మార్గాల్లో వచ్చే వారు ఇక్కడ ఆగడం కానీ, వాహనాలు పార్కింగ్ చేయడం కానీ చేయరాదని ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఇక, ఈ ప్రమాదానికి గల కారణాలు

# అమెరికాలో 40 మంది పౌరసత్వం రద్దు..

**-జాబితాలో పలువురు భారతీయులు!**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7 (నేటి దర్శిని )**
అమెరికా ప్రభుత్వం పౌరసత్వం విషయంలో కీలక చర్యలు చేపట్టింది. తప్పుడు వివరాలు ఇచ్చి లేదా తమ గతాన్ని దాచిపెట్టి అమెరికా పౌరసత్వం పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 40 మందిపై పౌరసత్వం రద్దు చేసేందుకు న్యాయపరమైన ప్రక్రియను ప్రారంభించింది. వీరిలో భారతీయుడు కూడా ఉన్నారు. అమెరికా ఆధునిక చరిత్రలో ఇదే అతిపెద్ద 'డీ-న్యాచురలైజేషన్' చర్యగా న్యాయశాఖ పేర్కొంది. అమెరికా పౌరసత్వాన్ని మోసం, చట్టవిరుద్ధ మార్గాల ద్వారా పొందిన వారిపై చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని దీంతో స్పష్టమవుతోంది. ఆగస్టు 21 నుంచి అక్టోబర్ 2 మధ్య దేశంలోని 19 ఫెడరల్ డిస్ట్రిక్ట్ కోర్టుల్లో ఈ 40 మందిపై సివిల్ కేసులు దాఖలయ్యాయి. వీరిలో కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసిన సమయంలో తమకు సంబంధించిన ముఖ్యమైన వివరాలను దాచిపెట్టారని, తప్పుడు సమాచారం ఇచ్చారని అధికారులు చెబుతున్నారు. గూఢచర్యం నుంచి లైంగిక నేరాల వరకు వివిధ తీవ్రమైన కేసుల్లో



ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు తమ గతాన్ని దాచిపెట్టి పౌరసత్వం పొందారని అమెరికా అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచ్ తెలిపారు. పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసాలను సహించబోమని స్పష్టం చేశారు. అమెరికా అధికారుల ప్రకారం బల్విందర్ సింగ్ రెండు వేర్వేరు గుర్తింపులను ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 1992లో ఒక గుర్తింపుతో ఇమ్మిగ్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆయన 2003లో మరో గుర్తింపుతో శాశ్వత నివాస హోదా (పర్మినెంట్ రెసిడెంట్) పొందినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత 2009లో అదే రెండో గుర్తింపుతో అమెరికా పౌరసత్వం పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే రెండు వేర్వేరు దరఖాస్తుల్లో నమోదైన వేలిముద్రలను పరిశీలించిన అధికారులు అవి ఒకే వ్యక్తివని గుర్తించినట్లు న్యాయశాఖ తెలిపింది. ఈ జాబితాలో అమెరికా నౌకాదళ మాజీ సైనికుడు జిన్‌చావో వీ కూడా ఉన్నారు. చైనాకు గూఢచర్యం చేశారనే ఆరోపణలతో ఆయన ప్రస్తుతం 200 నెలల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. మిగతా వ్యక్తులపై హత్య, మనీ లాండరింగ్, లైంగిక నేరాలు, పన్ను ఎగవేత, వివాహ మోసం వంటి పలు ఆరోపణలు ఉన్నట్లు న్యాయశాఖ తెలిపింది. ఈ 40 మందిలో ఒక్క దేశానికి చెందిన వారు మాత్రమే లేరు. మెక్సికో, పాకిస్థాన్, చైనా, నేపాల్, ఇరాన్, నైజీరియా సహా 20కి పైగా దేశాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. వీరిపై ఉన్న ఆరోపణలు, పౌరసత్వం పొందే సమయంలో వారు ఇచ్చిన సమాచారం ఇతర అంశాలను కోర్టులు పరిశీలించనున్నాయి. అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్టం ప్రకారం.. మోసం చేసి లేదా కీలకమైన సమాచారాన్ని దాచిపెట్టి పౌరసత్వం పొందినట్లు కోర్టులో రుజువైతే, వారి సహజీకృత పౌరసత్వాన్ని రద్దు చేసే అవకాశం ఉంది. పౌరసత్వం రద్దైన తర్వాత సంబంధిత వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరించే డిపోర్టేషన్ ప్రారంభం కావచ్చు. అయితే ఈ 40 మందిపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఆరోపణలు కోర్టులో రుజువు కావాల్సి ఉంది.

# థాయ్ మహిళకు షాక్..

**ప్రేమ, పెళ్లి పేరుతో రూ.60 లక్షలు స్వాహా..**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7 (నేటి దర్శిని )**
సోషల్ మీడియా ద్వారా థాయ్‌లాండ్ మహిళతో పరిచయం పెంచుకున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వ్యాపారి ఇర్ఫాన్.. ప్రేమ, పెళ్లి పేరుతో ఆమెను మోసం చేసి రూ.60 లక్షలు వసూలు చేశాడు. ఆ తర్వాత భారత్‌కు వచ్చేసి పరారయ్యాడు. భర్తను వెతుక్కుంటూ కాన్పూర్ వచ్చిన బాధితురాలికి.. ఇర్ఫాన్‌కు ఇప్పటికే పెళ్లై ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. డబ్బులు అడిగితే దాడి చేసి మతం మారాలని వేధించడంతో, బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.





## సంపాదకీయం

# అమెరికా కనుసన్నల్లో గ్రీన్‌ల్యాండ్




డొనాల్డ్ ట్రంప్ తన మొదటి అధ్యక్ష పదవీ కాలంలో డెన్మార్క్ ఆధీనంలోని గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవచ్చనే ఆకాంక్షను మొదటిసారి ప్రస్తావించారు. 2025 జనవరిలో తిరిగి వైట్‌హౌస్‌కు వచ్చిన తర్వాత కూడా ఆయన గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం విషయమై మరింత గట్టిగా మాట్లాడారు. 'ఎలాగైనా గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా భూభాగంగా చేసుకుంటాం' అని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు నాటోలో వ్యవస్థాపక సభ్యదేశమైన డెన్మార్క్‌తోపాటు, యూరప్ లోని అమెరికా మిత్రదేశాల్లో కూడా తీవ్ర అసంతృప్తిని కలిగించాయి. దీనికి ప్రతిస్పందనగా గ్రీన్‌ల్యాండ్‌పై తన సార్వభౌమాధికారాన్ని డెన్మార్క్ మళ్లీ స్పష్టం చేసింది. అయితే ఒక రాజీగా, గ్రీన్‌ల్యాండ్‌లో అమెరికా తన సైనిక ఉనికిని మరింత విస్తరించడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చింది. సెప్టెంబర్ 22న అమెరికా, డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ నాయకులు ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం 'గ్రీన్‌ల్యాండ్‌లో అవసరమైన చర్యలు తీసుకునేందుకు' అమెరికాకు అవకాశం ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైతే సైనిక బలాన్ని ఉపయోగిస్తామని ట్రంప్ గతంలో బెదిరించినప్పటికీ, ఇప్పుడు స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్‌నుంచి కొంత వెనక్కి తగ్గినట్టు కనిపిస్తుంది. అదే సమయంలో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌కు ప్రధాన భద్రతా రక్షణదారుగా ఉండే పాత్రను మరోసారి బలపరుస్తుంది. ప్రస్తుతం అమెరికా గ్రీన్‌ల్యాండ్ లోని పిటుఫిక్ స్పేస్‌బేస్‌లో సుమారు 150 మంది సైనికులను మోహరించింది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా దక్షిణ గ్రీన్‌ల్యాండ్‌లోని నార్సర్సువాక్ ప్రాంతంలో సైనిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో అక్కడ అమెరికాకు ఒక వైమానిక స్థావరం ఉండేది. అలాగే తూర్పు ప్రాంతం లోని మాస్టర్స్‌విగ్‌లో కూడా సైనిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. 1951 లో అమెరికా డెన్మార్క్ మధ్య కుదిరిన భద్రతా ఒప్పందం ప్రకారం మంచుతో కప్పబడి ఉన్న గ్రీన్‌ల్యాండ్‌లో సైనిక స్థావరాలను నిర్మించడానికి అమెరికాకు విస్తృత హక్కులు లభించాయి. రెండో ప్రపంచ యుద్ధం, ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌తో 30 కి పైగా సైనిక స్థావరాలు, ఇతర సైనిక కేంద్రాలను కలిగి ఉండేది. అయితే ముఖ్యంగా ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) ముగిసిన తరువాత వాటిలో చాలావరకు మూతపడ్డాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఆర్కిటిక్ ప్రాంతంలో చైనా, రష్యా కార్యకలాపాలు పెరుగుతున్నాయని, గూఢచర్య కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ట్రంప్ పరిపాలనా అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. మంచు కరుగుతున్న కారణంగా గతంలో చేరుకోవడం కష్టమయ్యే ప్రాంతాలు ఇప్పుడు అందుబాటు లోకి వస్తుండటంతో ఆర్కిటిక్ ప్రాంతం వ్యూహాత్మకంగా మరింత ముఖ్యమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా ఆ ప్రాంతంలో తన వ్యూహాత్మక స్థితిని బలోపేతం చేసుకోవాలని కోరుకుంటోంది. ఈ వ్యూహంలో గ్రీన్‌ల్యాండ్ కీలక పాత్ర పోషిస్తుందని అమెరికా భావిస్తోంది. ఆ ఒప్పందం ప్రకారం సుమారు 50,000 మంది జనాభా ఉన్న గ్రీన్‌ల్యాండ్ భవిష్యత్తులో స్వతంత్ర దేశంగా మారినా, అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని గౌరవిస్తూ నాటోలోనే కొనసాగుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ఈ ఒప్పందం ద్వారా గ్రీన్‌ల్యాండ్ లోని సైనిక స్థావరాలను అమెరికా నిరవధికంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అలాగే నాటోలో లేని శత్రు లేదా ప్రత్యర్థి దేశాలు గ్రీన్‌ల్యాండ్‌లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేయకూడదని, అలాగే గ్రీన్‌ల్యాండ్ లోని సున్నితమైన రంగాల్లో ప్రధానంగా అరుదైన ఖనిజాలు పెట్టుబడులు పెట్టకూడదని, ఈ ఒప్పందం నిర్దేశిస్తుంది. డెన్మార్క్ ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్‌లో చైనా పెట్టుబడులను అడ్డుకుంది. ఈ ఒప్పందం ఆ పరిమితిని అధికారికంగా స్థిరపరిచినట్టవుతుంది. అందువల్ల ఒప్పందం కాగితాలపై చూస్తే గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్ రాజ్యంలో స్వపరిపాలన కలిగిన స్వయం ప్రతిపత్తి ప్రాంతంగా కొనసాగవచ్చు. అదే సమయంలో, అమెరికా దాని ప్రధాన వ్యూహాత్మక రక్షణ భాగస్వామిగా ఉండి, గ్రీన్‌ల్యాండ్‌పై గణనీయమైన వ్యూహాత్మక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. వాషింగ్టన్, నాటో, డెన్మార్క్‌లకు ఆమోదయోగ్యంగా ఉండే ఒక దౌత్యపరమైన ఏర్పాటుగా ఇది కనిపిస్తుంది. గ్రీన్‌ల్యాండ్ ద్వీపానికి ఒకవైపు అట్లాంటిక్, మరోవైపు ఆర్కిటిక్ జలాలు చుట్టుముట్టి ఉన్నాయి. వాతావరణ మార్పులకు, భూతాపానికి, ఆర్కిటిక్ సముద్రం లోని హిమానీ నదులు, మంచు ఫలకాలు కరుగుతుంటాయి. దీనివల్ల నౌకా రవాణాకు కొత్త మార్గాలు ఏర్పడుతుంటాయి. దీంతో సముద్ర వాణిజ్యం విస్తరించడానికి ఎక్కువగా వీలవుతుందని అమెరికా ఆశ పడుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో ఆర్కిటిక్ జలాల్లో నూతన నౌకా రవాణా మార్గాలను అభివృద్ధి చేయడానికి రష్యా, చైనా దేశాలు కూడా ఆరాటపడుతున్నాయి. కానీ ఇప్పటి కొత్త ఒప్పందంతో ఆ దేశాల ప్రయత్నాలు సాగకపోవచ్చు. ఇదిలా ఉండగా గ్రీన్‌ల్యాండ్‌లో 35 కీలకమైన ఖనిజాల్లో 25 ముడి ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని 2025లో నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. ఎలక్ట్రిక్, వాహనాలు, బ్యాటరీల్లో ఈ ఖనిజాలను వినియోగిస్తారు. అలాగే గ్రీన్‌ల్యాండ్ మంచు ఫలకలు కరుగుతుండడంతో చమురు, గ్యాస్, ఇతర కీలకమైన ఖనిజాలను తవ్వి తీయడం సులువవుతుంది. దీంతో చైనాకు గట్టిపోటీ ఇవ్వగలుగుతామని అమెరికా భావిస్తోంది. మొత్తం మీద గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం సంగతి ఎలా ఉన్నా ఒప్పందంతో అనేక లాభాలు కలుగుతాయని అమెరికా ఆశిస్తోంది.

## మహబూబ్‌నగర్--డోన్ రైల్వే లైన్ డబ్లింగ్‌పై సమీక్ష

● భూసేకరణ దాదాపు పూర్తి.. త్వరలో మిగిలిన ప్రక్రియ పూర్తి







**మిడ్జిల్, మహబూబ్‌నగర్, అక్టోబర్ 07 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** తెలంగాణలోని ప్రగతి/పీఎంజీ ప్రాజెక్టుల పెండింగ్ అంశాలపై బుధవారం ఢిల్లీ నుంచి కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ కార్యదర్శి (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రంలో అమలవుతున్న నీటిపారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతితో పాటు పెండింగ్ అంశాలపై సమీక్షించారు. సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మహబూబ్‌నగర్--డోన్ రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించిన భూసేకరణ పురోగతిని కలెక్టర్ వివరించారు. భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, మిగిలిన స్వల్ప భూసేకరణను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్‌డీఓ నవీన్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీటి లీకేజీతో ధ్వంసమైన రహదారి.. వాహనదారుల నరకయాతన

● పట్టించుకోని అధికారులు.. ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలు



**మిడ్జిల్, అక్టోబర్ 7 (నేటి దర్శిని):** మిడ్జిల్ మండల పరిధిలోని వేముల గ్రామ శివారులో వాడ్యాల గేటు నుంచి మసిగుండ్లపల్లి వెళ్లే ప్రధాన రహదారి దెబ్బతిని గుంతలమయంగా మారింది. పైపులైన్ లీకేజీ కారణంగా రోడ్డుపైకి నీరు చేరడంతో రహదారి పూర్తిగా ధ్వంసమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పరిస్థితి అధ్వానంగా మారినా సంబంధిత అధికారులు కనీసం పరిశీలనకు కూడా రాకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి లీకేజీని అరికట్టడంతో పాటు ధ్వంసమైన రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గంజాయి కేసు చేదించిన సీఐ వెంకటేశ్వర్లుతో పాటు సిబ్బందికి నగదు ప్రోత్సాహకం

● అందించిన డిసిపి నారాయణరెడ్డి




**ఆమనగల్లు,అక్టోబర్ 07(నేటి దర్శిని);** గంజాయి అక్రమ రవాణా కేసును సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఆమనగల్లు ఎస్హెచ్ఓ ఎస్.వెంకటేశ్వర్లు మరియు ఇతర పోలీస్ సిబ్బందిని మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి అభినందించారు.విశ్వసనీయ సమాచార ఆధారంగా గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.35 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసి గంజాయి అక్రమ రవాణా గుట్టును రట్టు చేయడంలో సీఐ వెంకటేశ్వర్లు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేశారని డిసిపి వారిని ప్రశంసించారు.ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లుకు,ఇతర పోలీస్ సిబ్బందికి డిసిపి నారాయణరెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతిని అందించి వారి అభినందించారు.నేరాల నియంత్రణలో పోలీసులు మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిసిపి తెలియజేశారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● శేరిపల్లి, రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్
● గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. అధికారులతో మాట్లాడి పరిష్కారానికి హామీ
● రత్యతండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**దేవరకొండ, అక్టోబర్07 (నేటి దర్శిని):** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని శేరిపల్లి, రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, తమ సమస్యలు, సంఘాల కార్యకలాపాలపై చర్చించుకోవడానికి సరైన వేదికలు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ, వారి సంఘాలను బలోపేతం చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. మహిళా సమాఖ్య భవనాలు అందుబాటులోకి రావడం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పొదుపు సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

**మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండ**

మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పొదుపు, రుణ సదుపాయాలతో పాటు జీవనోపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, బ్యాంకు రుణాల ద్వారా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు సహకరించడం, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

మహిళల సంక్షేమం కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రతతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**గ్రామ సమస్యలపై ఆరా**

మహిళా సమాఖ్య భవనాల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న లిరోడ్లు, తాగునీరు, మురికి కాలువలు తదితర మౌలిక సదుపాయాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

**ఇందిరమ్మ ఇంట్లోకి కొత్త అడుగు**

రత్యతండాలో మహిళా సమాఖ్య భవనం ప్రారంభించిన అనంతరం అదే తండాకు చెందిన ఆర్. శిరీష--హన్మంత్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, నియోజకవర్గంలో పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని బాలు నాయక్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాల్లో అధికారులతో పాటు వడిత్య పద్మ, వద్య గోమి, మారుపాకుల సురేష్ గౌడ్, కొర్ర రామ్ సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఆర్. శంకర్ నాయక్, రామావతు శ్రీను, జబ్బర్, బిక్కు, సైదా, రమేష్, జబ్బు అంజి యాదవ్, కోశి, వార్డు మెంబర్లు, గోపుల లింగయ్య, మాల సురేందర్ రెడ్డి, ఇంద్రకంటి యాదవచారి, ఇంద్రకంటి శ్రీనివాసాచారి, గోపాల్ సింగ్, ధరమ్ సింగ్, వడిత్య వెంకటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి కృషి చేసిన ఘనత కేసీఆర్‌దే

● అంబేద్కర్ ఆశయ సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి






**ఎల్బీనగర్, అక్టోబర్ 7 (నేటి దర్శిని):** దళితులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కృషి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావుకే దక్కుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. నాగోల్ డివిజన్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితుల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ నాయకత్వంలో దళిత బంధు పథకం ద్వారా మరింత మంది అర్హులైన దళిత కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు స్థానంలో ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం మాట తప్పి దళితులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని దళితులు ఐక్యంగా ముందుకు సాగుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు సామాజిక సమానత్వం, అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు గోల్కొండ మైసయ్య, మల్లెపాక యాదగిరి, ఉమామహేశ్వర్, పార్షపు శ్రీధర్, మద్దెల నర్సింహ, రుద్రల స్వామి, కదారి పెంటయ్య, రెడ్డి మాల పెద్ద కృష్ణ, స్టైలాబ్, కోదండ సురేష్, కొత్తపేట ప్రభాకర్, రాజేందర్, దప్పు వినోద్, కటేపక రవి, చెంగల్ చంద్ర మోహన్, కొంగర మహేష్, గౌరీశంకర్, సంగిపేట నరేష్, గోపి మధు, జలేందర్, నరేష్, శ్రీనివాస్, ఏర్పుల గాలయ్య, ఏర్పుల యాదయ్యతో పాటు మహిళా నాయకులు అనిత, పద్మ, విజయలక్ష్మి, నిర్మల, జ్యోతి, రేణుక, లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి

● సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు బోల్గం నాగరాజ్ గౌడ్
● పారదర్శకత, నిష్పక్షపాతమే ఎన్నికల సంఘానికి ప్రాధాన్యం కావాలి



మిడ్జిల్ సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడు బోల్గం నాగరాజ్ గౌడ్

**మిడ్జిల్ , అక్టోబర్ 07 ( నేటి దర్శిని):** ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని మిడ్జిల్ సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షుడు బోల్గం నాగరాజ్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు, ప్రజలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు, ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలతో సమాధానం ఇవ్వాలని కోరారు. ఓటర్ల జాబితాల రూపకల్పన నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై వస్తున్న ఆరోపణలకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేని పరిస్థితి ఉంటే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని నాగరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని నాగరాజ్ గౌడ్ కోరారు.'

## దళిత మహిళపై దాడి..

# నిందితటికి కటకటాలు...

- దళిత మహిళపై దాడి చేసిన అమర్నాథ గౌడ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు: డీఎస్పీ శ్రీనివాసరావు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
- పీకే మల్లేపల్లి లో వివో ఏ పై కులం పేరుతో దూషణ దాడి చేసిన నిందితుడు కొప్పుల అమర్నాథ్ గౌడ్ అరెస్ట్ డీఎస్పీ శ్రీనివాసరావు
- ఎస్సీ ఎస్టీ కులం పేరుతో దూషించిన, దాడి చేసిన కఠిన చర్యలు తప్పవు డిఎస్పి
- డివిజన్లో మహిళలపై దాడి జరిగితే సహించేది లేదు చట్ట ప్రకారం చర్యలు డిఎస్పి






**దేవరకొండ, అక్టోబర్07 (నేటి దర్శిని):** దళిత మహిళపై జరిగిన దాడి ఘటనపై డిఎస్పి కార్యాలయంలో , బుధవారం డీఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ దళిత మహిళపై దాడి చేసిన అమర్నాథ్ గౌడును బుధవారం ఉదయము అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. చింతపల్లి మండలంలో కలకలం రేపిన ఘటన మహిళ సంఘాలకు సంబంధించిన డబ్బుల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను ప్రశ్నించినందుకు పీకే మల్లేపల్లి గ్రామానికి చెందిన వీవోఏ గనిపల్లి మాధవిపై (భర్త అబ్బయ్య) కులం మాదిగ వారిపై కొప్పుల అమర్నాథ్ గౌడ్ కులం పేరుతో దుర్భాషలాడుతూ దాడికి పాల్పడిన. ఈ ఘటనపై చింతపల్లి పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వీవోఏగా విధులు నిర్వహిస్తున్న గనిపల్లి మాధవిపై మహిళ సంఘాలకు సంబంధించిన డబ్బుల విషయంలో కొందరు వ్యక్తులు ఆరోపణలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభలో తనపై ఆరోపణలు చేసిన వారిని మాధవి ప్రశ్నిస్తుండగా, గ్రామానికి చెందిన కుప్పల అమర్నాథ్ గౌడ్ అనే వ్యక్తి మహిళపై అవమానకరంగా ప్రవర్తిస్తూ కులం పేరుతో దుర్భాషలాడి, దాడికి పాల్పడిన అమర్నాథ్ పై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి అదే రోజు ఎఫ్ఐఆర్ చేశారని పేర్కొన్నారు

**ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లు నమోదు**

బాధితురాలి ఫిర్యాదుపై చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 172/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 74, 115(2), 352తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం, 2015లోని సెక్షన్లు 3(1)(r), 3(1)(S), 3(2)(va)లను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అక్టోబర్ 2, 2026న మధ్యాహ్నం ఘటన జరిగిన, అదే రోజు సాయంత్రం పోలీసులు ఎఫ్ఐఆర్ చేశారని డిఎస్పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్రామంలో ఏదైనా ఆర్థిక వ్యవహారంపై ఆరోపణలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. అంతేకానీ, బహిరంగంగా దుర్భాషలాడటం, దాడికి పాల్పడిన తీరు ఆందోళన కలిగించిందని మహిళపై దాడి జరిగిన పీకే మల్లేపల్లి గ్రామానికి డీఎస్పీ శ్రీనివాసరావు సందర్శించి బాధితురాలు ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో భారతీయ నస్య సశీహిత (బి.ఎన్.ఎస్) 2023 మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం సమగ్ర విచారణ జరిపి, చట్ట ప్రకారం పలు సెక్షన్ల కింద 354, 324,504, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేసిన పోలీసులు నిందితుడు కొప్పుల అమర్నాథ గౌడ్ ను బుధవారం అదుపులోకి తీసుకొని వైద్య పరీక్షల అనంతరం లీగల్ అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసి నిందితుడిని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అదేవిధంగా డిండి మండలం ఖానాపురం గ్రామంలో దళిత మహిళపై దాడి జరిగిన విషయంపై సమగ్ర విచారణ జరిపి నిందితులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు మహిళలపై దాడులు, అనగారిన వర్గాలపై వేధింపులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దేవరకొండ డిఎస్పి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ రాజు ఎస్సై ముత్యాల రామ్మూర్తి పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌ను గడువులోగా

# పూర్తి చేయాలి




**మిడ్జిల్, మహబూబ్‌నగర్, అక్టోబర్ 7 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో ):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు, డబుల్ ఓట్లు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ నోటీసులు, విచారణలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 862 పోలింగ్ కేంద్రాలు, 7,32,488 మంది ఓటర్లు ఉండగా, వివిధ కారణాలతో 1,03,086 మంది తొలగింపుల అనంతరం ముసాయిదా జాబితాలో 6,29,402 మంది నమోదయ్యారని కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఓటరు వివరాల్లో తేడాలున్న 2,36,590 మందికి నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# వెల్జాల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరిన కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి అక్టోబర్ 07 (నేటి దర్శిని):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జి. శ్రీనివాసమూర్తి, ఎం. అంబాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏ. అంజయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచులు బి. నరసింహులు, అజీజ్, నాయకులు పి. అశోక్‌బాబు, ఏ. వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. ఆరిఫ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ టి. కృష్ణయ్యగౌడ్, వద్దే రాజు, పులిజాల విష్ణు, ఈ. రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో

# 'శ్లోక' స్కూల్ చెలగాటం!

- అనుమతులు లేకున్నా అడ్డగోలుగా 10వ తరగతి వరకు పాఠాలు
- సీబీఎస్ఈ పేరుతో లక్షల్లో ఫీజుల దందా.. నోరుమెదపని యాజమాన్యం
- ఎంఈఓ రామారావు లాలూచీపై వెల్లువెత్తుతున్న అనుమానాలు










**ఉప్పల్, అక్టోబర్ 07 (నేటి దర్శిని):** రాష్ట్రంలో విద్యాశాఖ తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన యంత్రాంగం నిర్లక్ష్యంతో ప్రైవేట్ యాజమాన్యాల అక్రమాలకు అడ్డాగా మారుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల అండదండలతో ప్రైవేట్ విద్యాసంస్థలు సామాన్య, మధ్యతరగతి వర్గాల జేబులు గుల్ల చేస్తున్నాయి. పిల్లలకు నాణ్యమైన విద్య దక్కుతుందనే నమ్మకంతో ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్న తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని, ఉప్పల్ భగాయత్‌లోని 'శ్లోక పాఠశాల' వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోంది. ఈ పాఠశాలకు ఎలాంటి సీబీఎస్ఈ (C.B.S.E) అనుమతులు లేవు. అయినప్పటికీ బోర్డు పేరు చెప్పి అక్రమంగా తరగతులు నిర్వహిస్తూ రూ.లక్షల్లో ఫీజులు దండుకుంటోంది. ప్రభుత్వం నుంచి కేవలం 7వ తరగతి వరకు మాత్రమే స్టేట్ సిలబస్ అనుమతులు పొందిన ఈ స్కూల్, అధికారుల నిఘా లోపాన్ని ఆసరాగా చేసుకుని 10వ తరగతి వరకు నడుపుతూ దందా సాగిస్తోంది. గుర్తింపు లేని తరగతుల్లో విద్యార్థులను చేర్చుకుంటూ, చదువును వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను నిలువునా మోసం చేస్తోంది. ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం వెనుక స్థానిక ఉప్పల్ ఎంఈఓ రామారావు పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుస్తున్నా ఎంఈఓ కానీ, యాజమాన్యం కానీ నోరు మెదపకపోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు పణంగా పెడుతూ అక్రమ వసూళ్లకు తెగబడుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం గమనార్హం. వందలాది మంది విద్యార్థుల చదువు ప్రమాదంలో పడుతుంటే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కీలక శాఖలను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ పెద్దలకు ఈ అక్రమాల బాగోతం చేరడం లేదా లేక క్షేత్రస్థాయి అధికారుల తీరుతో ఉపేక్షిస్తున్నారా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి శ్లోక పాఠశాల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన యాజమాన్యంతో పాటు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్

# దిష్టిబొమ్మ దహనం

- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ నాయకుల ఆందోళన



**ఆమనగల్లు, అక్టోబర్ 07 (నేటి దర్శిని):** రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీశైలం .. హైదరాబాద్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, 10 వ వార్డ్ కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కృష్ణ నాయక్, విజయ్, ఎంగలి ప్రసాద్, వస్పుల శ్రీకాంత్, కొండల్‌రెడ్డి, వగ్గు మహేష్, బాబా,విజయ్ రాథోడ్ , అమర్‌సింగ్, శ్రీను, అలీం, సురేష్, రాఘవేందర్, ఎండి అబ్దుల్ రహీం, కృష్ణ యాదవ్, కండె సాయి, రాజు, దేవరశెట్టి మహేష్, శివ, హరిలాల్, పరమేష్, నర్సింహా, గోపాల్, మైసయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,50,000/- ఒక లక్ష యాభై వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీ ని అందచేసిన పియేసి చైర్మన్ ఆకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 07 (నేటి దర్శిని):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీకి చెందిన తోట వెంకట రమణ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 1,50,000/- ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్వోసీ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహాకారం అందించిన ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజు, నాయి నేని చంద్రకాంత్ రావు,ప్రసాద్,తిరుపతి, అవుల రవిందర్,క్రిష్ణాంక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీనామా చేయాలి

### ఆంగోత్ వెంకటేష్ పవార్



**హైదరాబాద్( అక్టోబర్ 7) (నేటి దర్శిని):** ఓట్ల సవరణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారంటూ,కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండియా కూటమి ఆధ్వర్యంలో చలో లోక్‌భవన్ (రాజ్‌భవన్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్ పవార్ తెలిపారు.ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు భారీ ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్తో పాటు ఇండియా కూటమి నాయకులు, ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంకటేష్ పవార్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చలో లోక్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ప్రచారం చేసిన టీఆర్పీ




**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 07 (నేటి దర్శిని):** తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బహుజన వర్కర్స్ యూనియన్ కత్తెర గుర్తుకు ఓటు వేయమని షాద్నగర్ బస్ స్టేషన్ లో షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఎమ్మె సంతోష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ గారు మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న గారి నాయకత్వంలో బహుజన వర్కర్స్ యూనియన్ తో కొత్త నాయకత్వం ప్రశ్నించే గొంతుకైనటువంటి తీన్మార్ మల్లన్న ఆశయాలతో ఆర్టీసీ కార్మికులకు వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వంతో పోరాడి సాధించుకుంటాం అని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులారా ఒక్కసారి ఆలోచించండి మోసగించే ప్రభుత్వాలకు కొమ్ముకాసే నాయకుల వెంట వెళితే నష్టం తప్పదని మీ న్యాయ మైన హక్కుల కోసం పోరాడే గొంతుకకు తోడ్పాటు అవ్వండని కోరారు ఈ కార్యక్రమంలో ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు ఆవ జగన్, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఉప్పర మౌని రాములు, షాద్నగర్ ౧౼ా నాయకులు గుల్ల హరిప్రసాద్, గడీల అంజయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కమిటీలు

- శాంతిగూడెంలో గ్రామ, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీల ఎన్నిక
- నూతన కమిటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే బాలు నాయక్
- పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్




**దేవరకొండ అక్టోబర్ 7 (నేటి దర్శిని)** దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎమ్మెల్యే కార్యాలయంలో డి శీడి మండలం శాంతి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల శశిధర్ రెడ్డి సూచనలతో, గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో డిండి మండలం శాంతిగూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాది కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయి కార్యకర్తలే వెన్నెముక అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు వారధిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, యువ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

నూతన కమిటీలకు అభినందనలు

శాంతిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా తెల్లూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షులుగా గణితి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా ఏ. విజయా రెడ్డి, ఉపాధ్యక్షులుగా అనంతయ్య ప్లస్ బి, లాలు, కోశాధికారిగా గాదె పోల్ రెడ్డి, సెక్రటరీగా తెలూరి శేఖర్ రెడ్డి, సహాయ సెక్రటరీగా జున్ను వెంకటేశ్వర రెడ్డి ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా కొవ్వూరి కోటయ్య, కోల నరసయ్య, ఏ. విజయ రెడ్డి, గణితి శ్రీనివాసులు, కే. నారాయణ రెడ్డి ఎన్నికయ్యారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులుగా కొట్టే చంద్రయ్య, అధ్యక్షులుగా కొట్టే మణికంఠ, ఉపాధ్యక్షులుగా సిహెచ్. హరీష్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎరుకల రామకృష్ణ కార్యదర్శిగా జిన్నశివకోటి రెడ్డి, కోశాధికారిగా ఎరుకల మధు ఎన్నికయ్యారు.

యూత్ కార్యవర్గ సభ్యులుగా గుంటక చరణ్ కుమార్ రెడ్డి, కొట్టే అనిల్, అనిశెట్టి కొండల్, మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరినీ ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందిస్తూ, పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామంలోని ప్రతి కుటుంబంతో అనుసంధానమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నూతనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గించిన జీతాలు పెంచండి

-వేతనాల తగ్గింపుపై ఏడో రోజు నల్లబ్యాడ్జీలతో నిరసన

-షాద్‌నగర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సిబ్బంది



**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 07 (నేటి దర్శిని):** వేతనాల తగ్గింపును నిరసిస్తూ షాద్‌నగర్ పురపాలక సంఘంలోని పనుల పరిశీలకులు, కంప్యూటర్ నిర్వాహకులు ఏడో రోజు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన తెలిపారు. గత జులై 12న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల కారణంగా గతంలో అందుతున్న వేతనాలు తగ్గాయని ఉద్యోగులు పేర్కొన్నారు.ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం.. పనుల పరిశీలకులకు గతంలో రూ.22,750 వేతనం చెల్లించగా, ప్రస్తుతం రూ.16,600కు తగ్గించినట్లు తెలిపారు. కంప్యూటర్ నిర్వాహకుల వేతనం రూ.19,500గా పేర్కొన్నారు. వేతనాల తగ్గింపుతో కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, రుణాల వాయిదాలు, నిత్యావసర ఖర్చులు భరించడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఉద్యోగులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించి, గతంలో చెల్లిస్తున్న వేతనాలను తగ్గించకుండా యథావిధిగా కొనసాగించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. గత రెండు నెలలుగా తగ్గించిన వేతనాలను తీసుకోకుండా తమ నిరసన కొనసాగిస్తున్నామని ఉద్యోగులు తెలిపారు. పురపాలక సంఘాల్లో ప్రజలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిరంతరం విధులు నిర్వహిస్తున్న తమ వేతనాలను తగ్గించడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. "మాకు అదనపు వేతనం కావాలని అడగడం లేదు. గతంలో చెల్లిస్తున్న వేతనాలను తగ్గించకుండా కొనసాగించాలన్నదే మా ప్రధాన డిమాండ్" అని ఉద్యోగులు స్పష్టం చేశారు.వేతనాల తగ్గింపుతో ఏర్పడిన సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గతంలో చెల్లిస్తున్న వేతనాలను యథావిధిగా కొనసాగించాలని పనుల పరిశీలకులు, కంప్యూటర్ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు పది వేల జరిమానా

-చౌదరిగూడెం మండలానికి చెందిన షేక్ అజ్మీర్ ను నిందితుడిగా కోర్టు పేర్కొంది

-షాద్‌నగర్ ప్రత్యేక పోక్సో కోర్టు తీర్పు. సంచలన తీర్పు...

-షాద్ నగర్ న్యాయమూర్తి ఎస్. స్వాతిరెడ్డి తీర్పు వెల్లడి



**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 07 (నేటి దర్శిని):** రంగారెడి జిల్లా చౌదరిగూడెశీ మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో పోక్సో కేసు నిందితుడికి షాద్‌నగర్‌లోని ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించినది నిందితుడిని మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదరిగూడెం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 121/2021గా కేసు నమోదైంది. ఈ కేసు ప్రత్యేక సెషన్స్ కేసు నంబర్ 55/2022గా విచారణకు వచ్చింది. భారతీయ శిక్షాస్మృతిలోని 354-డి, 323, 506 సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో చౌదరిగూడెం మండలానికి చెందిన షేక్ అజ్మీర్ (42)ను నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. కేసును విచారించిన షాద్‌నగర్‌లోని అత్యాచారం, పోక్సో కేసుల విచారణ, పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్. స్వాతిరెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు.నిందితుడిని ఐపీసీ సెక్షన్ 506, పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద దోషిగా నిర్ధారించిన కోర్టు.. ఒక్కో సెక్షన్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా చౌదరిగూడెం ఎస్ఐ కె. వెంకటేశ్వర్లు వ్యవహరించారు. షాద్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాస్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరిగింది. ప్రస్తుతం చౌదరిగూడెం ఎస్ఐగా బి. వెంకటేష్ విధులు నిర్వహిస్తున్నారు. కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ పి శ్రీశైలం, సమన్స్ విభాగం సిబ్బంది శ్రీ నికేతన్, లైజన్ ఆఫీసర్ సక్రియా నాయక్ మహిళా కానిస్టేబుల్ కే జ్యోతి తదితరులు ఈ కేసు సహకరించారు.

# బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్..

## - సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు. మొత్తానికి తాజా ఫోటోషూట్‌తో సమంత మరోసారి సోషల్ మీడియాలో తన గ్లామర్‌తో సందడి చేస్తున్నారు. ఆమె కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం అభిమానుల మధ్య విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



నెమలిలా మెరిసిపోతున్న టాలీవుడ్ బ్యూటీ

# రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్న కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా.!



బాలీవుడ్ ప్రముఖ జోడీ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా మరోసారి తల్లిదండ్రులు కాబోతున్నారు. తాము రెండో బిడ్డ కోసం ఎదురుచూస్తున్నట్లు ఈ జంట సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 7న వారు పంచుకున్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. గతంలో 2025లో వీరికి మొదటి సంతానంగా కూతురు 'సారాయ్' జన్మించిన విషయం తెలిసిందే.తమ జీవితంలోకి మరో చిన్నారి రాబోతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ దంపతులు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మరోసారి దేవుడు మాకు అత్యంత గొప్ప బహుమతిని ప్రసాదించాడు. మా హృదయాలు ప్రేమ, కృతజ్ఞతలతో నిండిపోయాయి అని రాసుకొచ్చారు. ఈ గుడ్ న్యూస్ తెలిసిన వెంటనే సినీ పరిశ్రమలోని ప్రముఖులు, స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. తమ మొదటి ప్రెగ్నెన్సీ సమయంలో ఒక జత చిన్న తెల్లటి బేబీ సాక్స్‌ను పట్టుకుని ఫోటో షేర్ చేసిన ఈ జంట, ఇప్పుడు రెండో ప్రెగ్నెన్సీ ప్రకటనలో కూడా అవే సాక్స్‌లను ఉపయోగించారు. ఈ కొత్త పోస్ట్‌లో వారి కూతురి చిన్నారి చెయ్యి కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మంచితనం బలహీనత కాదు!



నేటి సోషల్‌మీడియా యుగంలో ప్రశంసలతో పాటు ట్రోలింగ్స్ కూడా సహజమే. ముఖ్యంగా సెలబ్రిటీలు మాట్లాడే ప్రతీ మాటకు అర్థాన్ని వెతకడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో సాంఘిక మాధ్యమాల్లో వచ్చే ట్రోలింగ్స్, నెగెటివ్ ప్రచారంపై అగ్ర కథానాయిక రష్మిక మందన్న ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తాను అందరితో సరదాగా, స్నేహపూర్వకంగా ఉంటానని, ఎవరి కోసమో తన వ్యక్తిత్వాన్ని మార్చుకోనని స్పష్టం చేసింది. 'ప్రతీ ఒక్కరితో సఖ్యతగా ఉండాలన్నది నా ఫిలాసఫీ.మంచితనం బలహీనత కాదు. అందరికి నేను నచ్చాల్సిన అవసరం లేదు. నేను ఉన్న చోట పాజిటివ్ వైబ్స్ ఉండాలని కోరుకుంటా. అందుకే అందరితో స్నేహపూర్వకంగా ఉంటాను. దాని వల్ల నా కుటుంబ సభ్యులు, స్నేహితులు సంతోషంగా ఉంటారు' అని రష్మిక మందన్న పేర్కొన్నది. తాజా చిత్రం 'రణబాలి' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక మందన్న పై వ్యాఖ్యలు చేసింది. వివాహానంతరం విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న కలిసి నటించిన 'రణబాలి' ఈ నెల 16న భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్నది.

# రజినీకాంత్ 'జైలర్ 2' సెన్సార్ పూర్తి..

## -రన్‌టైమ్ ఎంతంటే!




సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' విడుదలకు సిద్ధమవుతోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుండగా తాజాగా ఈ చిత్రం. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'యూ/ఏ 16 ప్లస్' సర్టిఫికేట్‌ను జారీ చేసింది.సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న సెన్సార్ వివరాల ప్రకారం, 'జైలర్ 2' సినిమా నిడివి 165 నిమిషాల 18 సెకన్లగా లాక్ చేయబడింది. అంటే ఇది మూడు గంటల కంటే తక్కువ సమయమే ఉంది. 2023లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'జైలర్' రన్‌టైమ్ సుమారు 168 నిమిషాలు కాగా, దానితో పోలిస్తే ఈ సీక్వెల్ కేవలం మూడు నిమిషాలు మాత్రమే తక్కువగా ఉంది. భారీ తారాగణం, కొత్త పాత్రలతో ఈ ఫ్రాంచైజీని మరింత విస్తరిస్తూ నెల్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రజినీకాంత్ మరోసారి ముత్తువేల్ పాండియన్ పాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం విజయవంతం కాగా, ఈ సీక్వెల్‌లో ఎస్.జె. సూర్య, విద్యాబాలన్, సూరజ్ వటటంజారముాడు, మిథున్ చక్రవర్తి వంటి ప్రముఖ నటులతో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ కూడా తిరిగి తమ పాత్రల్లో అలరించనున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలను పెంచగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సెన్సార్ ప్రక్రియ పూర్తి కావడంతో మేకర్స్ ఇప్పుడు రిలీజ్ ఏర్పాట్లతో బిజీగా ఉన్నారు.

# లేడీస్ కాలేజీలో చేరిన అబ్బాయి..

## - ఆకట్టుకుంటున్న 'హైకూ' ట్రైలర్!




తమిళ దర్శకుడు యువరాజ్ చిన్నసామి దర్శకత్వంలో తెరకెక్కిన క్యూట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'హైకూ' . ఈ సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహిళా కాలేజీలో అనుకోకుండా మన హీరో జాయిన్ అవుతాడు. మరి అతడు జాయిన్ అయ్యాక ఏం జరిగింది. కాలేజీలో హీరో పడే పాట్లు, ఆ తర్వాత అనుకోని పరిస్థితులలో ఇద్దరు అమ్మాయిల మధ్య నలిగిపోయే ట్రయాంగిల్ లవ్ ట్రాక్ ట్రైలర్‌లో ఎంతో ఆసక్తికరంగా చూపించారు.'కోర్ట్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన శ్రీదేవి అప్పల ఈ చిత్రంలోనూ లీడ్ రోల్‌లో నటించగా, హీరో ఏగన్ మరియు ఫెమినా జార్జ్ జోడీ స్క్రీన్‌పై చాలా ఫ్రెష్‌గా కనిపించారు. సిద్ధు కుమార్ అందించిన సంగీతం, ప్రియేష్ గురుస్వామి సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను చాలా కలర్‌ఫుల్‌గా, రిచ్‌గా ప్రెజెంట్ చేశాయి. విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డా. డి. అరులానందు, మాథెవో అరులానందు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ ఫీల్-గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 23, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365